క్లుప్తంగా

సీపీని కలిసిన పోలీస్ అధికారులు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్ అధికారులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీపీని కలిసిన వారిలో కాజీపేట ట్రాఫిక్ సీఐ కె.సుజాత, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ సువర్ణ, రాయపర్తి ఎస్సై విజయ కుమార్ ఉన్నారు. సీపీ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఎక్సైజ్ సీఐని కలిసిన గౌడ సంఘం సభ్యులు

మడికొండ: నూతనంగా కాజీపేట ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న వేముల చంద్రమౌళిని శనివారం మడికొండ గ్రామ గీత రిక్షామిక సహకార సంఘం సభ్యులు ఎక్సైజ్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర రాజన్ బాబు, మాచర్ల సారంగపాణి, బైరి సాంబరాజు, మునిగాల రాజు, తదితరులు ఉన్నారు.

అంబాల ప్రశాంత్‌కు డాక్టరేట్



హన్మకొండ: హనుమకొండ ప్రశాంత్‌నగర్‌కు చెందిన అంబాల ప్రశాంత్‌కు మలేషియాకు చెందిన ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కేస్మండ్స్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీలో పార్టనర్‌షిప్‌గా ఉండి నేషనల్ టెక్నాలాజికల్ అసోసియేషన్‌చే ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ గుర్తింపు పొందింది. యేసు క్రీస్తు జననం, జీవిత చరిత్రపై చేసిన అధ్యయనానికి, ప్రశాంత్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఆఫ్ మినిస్ట్రీ ప్రకటించినట్లు ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అకాడమిక్ డీన్ డాక్టర్ రాజన్ గోపాలన్, జనరల్ సెక్రటరీ డాక్టర్ అనిష్ ఎస్.ఆర్ తెలిపారు.

లక్ష పూలతో అలంకరణ

కాజీపేట: 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఆవరణలో కొలువుదీరిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం లక్ష పూలతో ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు శని త్రయోదశిని పురస్కరించుకుని గణపతి హోమంతో పాటు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు జరిపించారు. వడమాల, తమలపాకులతో మాలలు, లక్ష పూలతో అలంకరణ చేశారు.

జెండావిష్కరణ



మడికొండ: మడికొండ సబ్ స్టేషన్ వద్ద టీఆర్‌వీకేఎస్ యూనియన్ జెండాను శనివారం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌వీకేఎస్ ద్వారానే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మధుసూదన్‌రెడ్డి, నరేంద్రపాల్, హరి ప్రసాద్, సెక్రటరీ బి.ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గులాం రబ్బాని, డివిజన్ అధ్యక్షకార్యదర్శులు సతీష్, సుధీర్, వివిధ డివిజన్ల అధ్యక్షకార్యదర్శులు, నాయకులు కృష్ణ, బాబు, రణదీర్, రాము, పాల్గొన్నారు.

19న మొహర్రం ప్రారంభం

ఖిలా వరంగల్ : చారిత్రిక ప్రసిద్ధి చెందిన కాకతీయుల రాజధాని ఖిలావరంగల్ మధ్యకోటలో ఈనెల 19న నుంచి మొహర్రం వేడుకలు ప్రారంభం కానుంది. ఈ వేడుకలు 11 రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో సాగనున్నా యి. మతాలకతీతంగా పీరీలను నెలకొల్పి భక్తి శ్రద్ధలతో పూజించనున్నారు. పీరీలను ప్రతిష్ఠించి పూజించే చావడీలు (అశ్రుఖానా)ను శనివారం బల్దియా అధికారులతో కలిసి మేయర్ గుండు సుధారాణి సందర్శించారు. అశ్రుఖానాలో రంగులు వేయాలని, రంగు రంగుల వీధిదీపాలను ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్లు ఉమ, సువర్ణ, అధికారులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. పింజర్ల, హనుమకొండ జిల్లా బస్‌స్టేషన్ ప్రాంతంలో ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హ్యాపీ షాపు ప్రారంభం

రామన్నపేట : వరంగల్‌లోని సూపర్‌బజార్ పెట్రోల్ పంపును సందర్శించే వినియోగదారులకు మరిన్ని సేవలందించాలని హెచ్‌పీ హ్యాపీ షాపు వ్యవస్థాప క దినోత్సవాన్ని పురస్కరించుకుని శని వారం ఏసీపీ బోనాల కిషన్ ప్రారంభించారు. హెచ్‌పీసీఎల్ చీఫ్ రీజినల్ మేనేజర్ శ్రీరావు సిద్ధార్థ, చైర్మన్ జనార్దన్, ఎండీ జగన్మోహన్‌రావు, వైస్‌చైర్మన్ షఫీ పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటా..

● వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

హసన్‌పర్తి: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. 2వ డివిజన్ వంగపహాడ్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన, డివిజన్ అధ్యక్షుడు జంగా కుమార్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్త కాలుకు ముల్లు గుచ్చినా పంటితో తీస్తానన్నారు. ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గనిపాక విజయ్, 1వ డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్, వంగపహాడ్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, మన బడి–మన బాధ్యత నియోజకవర్గ కన్వీనర్ దోమ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ మేర్గు రాజేష్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మండలపరిధిలోని వంగపహాడ్, ముచ్చర్ల, కోమటిపల్లి ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం ఎమ్మెల్యే అందించారు. అనారోగ్యంతో బాధపడుతూ భార్గవి, సతీష్, సుశీల సీఎం సహాయనిధికి దరఖాస్తులు చేసుకున్నారు. వారికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు. 56వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ సునీల్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, మణీందర్‌నాథ్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ విజయ్, పీఏసీఎస్ చైర్మన్ మేర్గు రాజేష్, కుడా మాజీ డైరెక్టర్ రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ జీఓ 58 వర్తింపజేస్తాం

అర్హులైన వారందరికీ జీఓ 58 వర్తింపజేస్తామని ఎమ్మెల్యే రమేశ్ హామీ ఇచ్చారు. 1వ డివిజన్‌కు చెందిన గుడిసెవాసులు శనివారం ఎమ్మెల్యేను కలిశారు. తమకు ఇళ్ల పట్టాలు అందించాలని కోరగా ఎమ్మెల్యే స్పందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీసీని సీఎంగా ప్రకటించిన పార్టీకే మద్దతు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు

హన్మకొండ: బీసీని సీఎంగా ప్రకటించిన పార్టీ వెనుకే తాముంటామని, మద్దతు ఇస్తామని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బీసీ రాజకీయ ప్లీనరీ సభకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి సంఘం నాయకులు, కార్యకర్తలు తరలివెళ్తున్న బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 శాతంగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నాయని, స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లయినా ఇప్పటివరకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్కరిని కూడా ఏ రాజకీయ పార్టీ సీఎంను చేయలేదని విమర్శించారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలే ఉంటారని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు దాడి మల్లయ్య యాదవ్, అన్నారపు యాకయ్య, తాళ్ల సంపత్ కుమార్, కాసగాని అశోక్, తమ్మెల శోభరాణి, సులోచన, పంజాల మధు గౌడ్, రమేష్, బిక్షపతి, మల్లేశం, రమేష్, అనిల్, రమేష్, శ్రీనివాస్, హరికృష్ణ, ధనుంజయ్ పాల్గొన్నారు.

ఎరుకల జాతి అభివృద్ధికే ఎంపవర్‌మెంట్ స్కీం



సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న సంఘం నాయకులు

హన్మకొండ: ఎరుకల జాతి ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎరుకల ఎంపవర్‌మెంట్ స్కీం తీసుకొచ్చారని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు అన్నారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపవర్‌మెంట్ స్కీం ప్రవేశ పెట్టిన సీఎం కేసీఆర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చిత్ర పటాలకు సంఘం నాయకులు క్షీరాభిషేకం చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం స్కీం పై అవగాహన సదస్సులో రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎరుకల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ.60 కోట్లతో ఎంపవర్‌మెంట్ స్కీం తీసుకువచ్చారన్నారు. గత ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు తెలంగాణ ఎరుకల జాతిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, నాయకులు కేతిరి రాజశేఖర్, కోనేటి సమ్మయ్య, పల్లకొండ కుమారస్వామి, ప్రభాకర్,దేవర రాజు, సదానందం, బిక్షపతి, సాంబశివ, రమేష్, సమ్మయ్య, ఎల్లేష్, రమేశ్, సురేందర్, తిరుపతి, పాల్గొన్నారు.

వాస్తు పేరుతో గేట్ మూసివేతకు కుట్ర

● తల్లిదండ్రుల విన్నపాన్ని పట్టించుకోని హెచ్ఎం



గేటు వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మడికొండ: వాస్తు పేరుతో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గేట్‌ను మూసి వేసేందుకు పాఠశాల హెచ్‌ఎం కుట్ర చేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై హెచ్ఎం సంధ్యారాణిని వారు కలిసి గేటు మూసివేయవద్దని అభ్యర్థించినా వినిపించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఒకే గ్రౌండ్‌లో హైస్కూల్, ప్రైమరీ పాఠశాలలు ఉండటంతో ఒకేసారి పాఠశాలలు వదిలితే మడికొండ-ధర్మసాగర్ రోడ్డు వైపు ఉన్న గేటు ఉంది. అయితే స్కూల్ వదిలిన తర్వాత ఐద, పది నిమిషాలు తాము ఆలస్యంగా వచ్చినా పాఠశాల చిన్నగేటువద్ద చిన్నారులు ఉంటారని తెలిపారు. రెండో గేటు వద్ద మెయిన్ రోడ్డు ఉండడంతో వందలమంది విద్యార్థులు వేచిఉండే పరిస్థితి లేదన్నారు. ఈ రోడ్డుపై భారీ భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గతంలోనూ రోడ్డు ప్రమాదాలు జరిగి విద్యార్థులు మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి. ఈ గేటు మూసివేస్తే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా గేటు మూసివేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గేటు మూసివేత ప్రయత్నం మానుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని తల్లిదండ్రులు హెచ్చరించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై హెచ్ఎం సంధ్యారాణిని వివరణ కోరగా గేటును పూర్తిగా మూసివేయడం లేదు. పాఠశాల వంట గది నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు నడిచేందుకు మూడు ఫీట్ల దారి వదిలి వేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై తల్లిదండ్రులకు వివరించినా అర్థం చేసుకోవడం లేదన్నారు.

నేడు పేరిణి నృత్య మహోత్సవం

నయీంనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నేరేళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో బంగారు తెలంగాణలో పేరిణి నృత్య మహోత్సవం-2023 పేరిట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అకాడమి అధ్యక్షుడు చంద్రకళా రామకృష్ణ తెలిపారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 80 మంది కళాకారులు కళా ప్రదర్శనలు ఇస్తారని కళాపోషకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పేరిణి ఆచార్యిణి చాతరాజు నవ్యజ, పేరిణి నాట్య గురువు గజ్జెల రంజిత్‌కుమార్, పేరిణి కళాకారులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కేయూలోని కో ఎడ్యూకేషన్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ముట్టడికి వెళ్లిన వారిని అరెస్టు చేయటం సరి కాదని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ కో చైర్మన్ జె.చందులాల్, కో కన్వీనర్ అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు టి. నాగయ్య. బాధ్యులు మధుకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

23న మెగా జాబ్‌మేళా



జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాకేష్‌రెడ్డి

హన్మకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభ గల నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 23న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి తెలిపారు. శనివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న జాబ్‌మేళా పోస్టర్‌ను ఆయా కంపెనీల ప్రతినిధులతో కలిసి రాకేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరంగల్ మహానగరం నుంచి దాదాపు 20 వేల మంది గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసుకున్నప్పటికీ సరైన ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అలాగే వివిధ ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడేలా రాకేష్‌రెడ్డి ఈ క్లాసెస్ యాప్‌ను అందించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చెందిన వివిధ మల్టీనేషనల్ కంపెనీలను ఒప్పించి మన వరంగల్‌కు తీసుకువస్తున్నామన్నారు. 50 పైగా కంపెనీలు ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివరాలకు 8074966782, 9059102521 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కాజీపేటలో ముస్తాబైన మహంకాళి ఆలయం

నేడు బోనాల పండుగ



ముస్తాబైన మహంకాళి ఆలయం

కాజీపేట: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే మహంకాళమ్మ బోనాల వేడుకకు కాజీపేటలోని ఆలయం అందంగా ముస్తాబైంది. ప్రతిఏటా ఆషాఢ మాసం చివరి ఆదివారం అత్యంత వైభవంగా భక్తులు ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. పట్టణంలోని విష్ణుపురిలో కొలువైన మహంకాళమ్మ ఆలయం నుంచి మహిళలు పసుపుతో తయారు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తుల కోలాహలం, నృత్యాల మధ్య పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహిస్తారు. దేవాలయ పూజారి ముత్యాలు రాజు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం రథయాత్ర సాగనుంది. ఊరేగింపు జరిపే ప్రాంతాల్లో వేపకొమ్మలు, మామిడి ఆకులు, రంగురంగుల కాగితాలు, ఫ్లెక్సీలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.

ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ..

గంభీరమైన శరీరంతో పెద్దపెద్ద మీసాలు, కాళ్లకు గజ్జెలు, ఒంటినిండా పసుపు రాసుకుని చేతిలో కొరడా పట్టుకుని నాట్యం చేసే పోతరాజుల విన్యాసాలు ఈ పండుగ ప్రత్యేకత. జిల్లా నలుమూలల నుంచి హిజ్రాలు క్రమం తప్పకుండా ఉత్సవాల అగ్రభాగాన నిలిచి బోనాలు ఎత్తుకుని చేసే నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటాయి.

ఆగస్టు 5, 6 తేదీల్లో కరాటే పోటీలు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్ అర్బన్ : ఆగస్టు 5, 6వ తేదీల్లో జాతీయ కరాటే పోటీలు వరంగల్‌లో నిర్వహించడం అభినందనీయమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. 8వ జాతీయస్థాయి షోటోఖాన్ కరాటే పోటీల వాల్ పోస్టర్లను ఆమె శనివారం ఆవిష్కరించారు. వరంగల్ బల్దియా ఇండోర్ స్టేడియంలో జరిగే కరాటే పోటీల ఆవిష్కరణ అనంతరం మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరాటే క్రీడకు నిధులు కేటాయిస్తుందని ప్రతి సంవత్సరం ప్రతి హైస్కూల్ విద్యార్థినిలకు ఉచితంగా మూడు నెలల పాటు శిక్షణ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో గురు షోటోఖాన్ కరాటే అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు ఊరుగొండ చంద్రశేఖర్, వరంగల్ జిల్లా షోటోఖాన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా, మాస్టర్ సోమ శ్రీధర్, బైరి మహేందర్, తూముల పరమేష్, శ్రీనాథ్, యాసీన్, మాస్టర్ వినయ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ చీకటి సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకుడు గుండు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జీటీఏ సభ్యులు

కాశిబుగ్గ : పాతపెన్షన్ విధానమే ధ్యేయంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ చేపడుతున్న పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ఈనెల 21న జిల్లాకు చేరుకుంటుందని పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి రవీందర్‌రెడ్డితో ప్రతాప్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రథయాత్రకు జీటీఏ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. జీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాచారి, రాజేందర్, రఘు, రవి, నవీన్, గంగాధర్, బిక్షపతి ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాశీవిశ్వేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



కాశిబుగ్గ : స్థానిక కాశీవిశ్వేశ్వరాలయంలో శని వారం ఆషాఢ మాసశివరాత్రి, శని త్రయోదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున కాశీవిశ్వేశ్వరునికి మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే ఆలయంలో శనిభగవానునికి తైలాభిషేక, నవగ్రహ పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేస్తున్న బీఆర్ఎస్

కాశిబుగ్గ : అబద్ధపు హామీలతో రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. శనివారం కాశిబుగ్గ జంక్షన్‌లో వరంగల్ తూర్పు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో దళితులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, అధికార ప్రతినిధి పోలెపాక పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

హసన్‌పర్తి: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినులు అన్ని రంగాల్లో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సుమతిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి సూచించారు. మండలం అన్నాసాగరం శివారులోని సుమతిరెడ్డి కళాశాలలో శనివారం ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి మెమొంటోలు అందజేశారు.

వీధికుక్కల పట్టివేత

ఖిలావరంగల్: వరంగల్ 33వ డివిజన్ రైల్వేగేట్ పెరకవాడలో బల్దియా అధికారుల ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ పర్యవేక్షణలో సిబ్బంది వీధికుక్కలను పట్టుకున్నారు. గత కొద్ది రోజులుగా పెరకవాడ రహదారులపై వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. శనివారం కార్పొరేటర్ స్పందించి బల్దియా అధికారులు పర్యవేక్షణలో సిబ్బంది వీధికుక్కలను పట్టి సంరక్షణ కేంద్రానికి తరలించారు.

కార్మికులు భాగస్వాములు కావాలి

హసన్‌పర్తి: కార్మికులు ఆర్థిక పోరాటాలతో పాటు రాజకీయ పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు నేదునూరి రాజమౌళి పిలుపునిచ్చారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ చేపట్టిన దీక్ష శిబిరాన్ని శనివారం రాజ మౌళి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో జీపీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కోశాధికారి చాతళ్ల సదానందం, నాయకులు పాల్గొన్నారు.

'చదువుల పండుగ'ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

కాశిబుగ్గ : విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటింటా చదువుల పండుగ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని స్థానిక నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(గుడిబడి) హెచ్ఎం కుంట రవికుమార్ సూచించారు. శనివారం ఆయన అధ్యక్షతన పాఠశాలలో పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ నరేంద్రకుమార్ హాజరై మాట్లాడారు.

ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మడికొండ: స్థానిక వ్యాసపురి కాలనీ శ్రీ వేదవ్యాస పబ్లిక్ స్కూల్‌లో సేవా భారతి, గోద్రెజ్ ఆధ్వర్యంలో సెంటర్ వర్ ఎక్స్‌లెన్స్ పేరుతో ఎయిర్ కండిషనర్, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్‌మిషన్, మైక్రో ఒవేన్, ఇతర గృహోపకరణాల రిపేర్ కోర్సులను నిర్వహించనున్నారు.ఈ నెల 17 నుంచి కొత్త బ్యాచ్ ప్రారంభంకానున్నట్లు తెలిపారు. వివరాల కోసం 9059907740లో సంప్రదించాలని సేవా భారతి జిల్లా కార్యదర్శి ఎం.హనుమారెడ్డి, ఆవాస ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు.

మంత్రిని కలిసిన సంగీత కళాకారులు

హన్మకొండ కల్చరల్ : ప్రభుత్వ పాఠశాలలో సంగీత పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నగరానికి చెందిన సంగీత కళాకారులు కోరారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. 1992లో డీఎస్సీ ద్వారా మ్యూజిక్ పోస్టులు భర్తీ చేశారనీ తిరిగి ఇప్పటివరకు భర్తీ చేయకపోవడం వల్ల ఎంతో మంది సంగీత విద్యార్థులు నిరాశకు గురవుతున్నారని తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో ఉమ్మడి లక్ష్మణాచారి, స్వర్ణలత, నవ్యశ్రీ, సుకుమార్, ప్రవీణ్, విజయ్, తదితరులు ఉన్నారు.

వీసీని సన్మానించిన డీన్‌లు

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ లభించినందుకు వీసీ రమేశ్‌ను శనివారం సాయంత్రం అకాడమిక్ కమిటీ హాల్‌లో వివిధ విభాగాల డీన్‌లు శాలువా కప్పి పూలబొకేతో సన్మానించారు. కార్యక్రమంలో సైన్స్ డీన్ ఎ మల్లారెడ్డి, విద్యావిభాగం డీన్ అడ్జెంట్ రాంనాథ్ కిషన్, సోషల్‌సైన్స్ డీన్ మనోహర్, ఆర్ట్స్ డీన్ అయిలయ్య, ఫార్మసీడీన్ నర్సింహారెడ్డి, ఇంజనీరింగ్ డీన్ శ్రీనివాసులు, కామర్స్‌అండ్ బిజినెస్ మేనేజ్‌మెంటు కళాశాల డీన్ అమరవేణి, కేయూ అడ్మిషన్‌ల డైరెక్టర్ వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సుదన్

హసన్‌పర్తి : 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దేవన్నపేటకు చెందిన మేకల సుదన్ నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రకటించారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

మడికొండ: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు మద్దెల ఎల్లేష్ పిలుపునిచ్చారు. కాజీపేట మండలం రాంపూర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం బీకేఎంయూ రెండో మండల మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26న జిల్లా సీపీఐ కార్యాలయంలో బీకేఎంయు మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

రామన్నపేట : వరంగల్ నగరంలోని 22వ డివిజన్ పోచమ్మగుడి ఎస్సీ కాలనీలో శనివారం నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ బస్వరాజు కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

హన్మకొండ: ఆగస్టు రెండో వారంలో జరిగే మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం అంతిమ దశకు చేరుకుని పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత సాధించుకునే దగ్గరలో ఉందన్నారు. సమావేశంలో నాయకులు గంగా రపు శ్రీనివాస్ మాదిగ, శనిగరపు రవీందర్ మాదిగ, మురళి మాదిగ, కిరణ్ మాదిగ, ప్రతాప్ మాదిగ, కళ్యాణ్ మాదిగ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

న్యూశాయంపేట : హనుమకొండ హంటర్‌రోడ్‌లో కాజీపేట మైనారిటీ గురుకుల(బాలురు) కళాశాలలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ముస్లిం మైనారిటీ సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ ఎన్.సౌజన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 99121 16888, 97052 28402 నంబర్లలో, నేరుగా గానీ కళాశాలలో సంప్రదించాలన్నారు.

రంగశాయిపేటలో వ్యక్తి అదృశ్యం



శౌకత్ అలీ

ఖిలా వరంగల్ : వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గవిచర్ల క్రాస్‌రోడ్డు రంగశాయిపేటకు చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రంగశాయిపేటకు చెందిన ఎండీ. శౌకత్ అలీ (58) మతిస్థిమితం సరిగా లేదు. ఇంతకాలం అతని తల్లికి సేవలు చేస్తూ 15 ఏళ్లుగా తల్లితోనే ఉండేది. అనారోగ్యంతో అతని తల్లి మృతి చెందడంతో నాలుగేళ్ల క్రితం ఇంటికి చేరుకున్నాడు. గత 29న ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడు. అతని కోసం బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఆతడి కుమారుడు ఎండీ రబ్బాని ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.